నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
ఆదివారం | 22 జూన్ 2025
పేజీలు 8



# ప్రతిరోజు యోగాను అభ్యసించాలి







- ❁ యోగాను జిల్లా ప్రజలందరూ ప్రతిరోజు అభ్యసించి శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలి
- ❁ అన్నమయ్య జిల్లాను యోగాంధ్రలో మొదటి స్థానంలో నిలిపిన జిల్లా ప్రజలకు అభినందనలు
- ❁ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి మేజర్‌న్యూస్:** యోగాను జిల్లా ప్రజలందరూ ప్రతిరోజు అభ్యసించి శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని, అన్నమయ్య జిల్లాను యోగాంధ్ర కార్యక్రమంలోని వివిధ అంశాలలో మొదటి స్థానంలో నిలిపిన జిల్లా ప్రజలకు అభినందనలు తెలిపారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం రాయచోటిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి నాయకత్వంలో 5000 మంది తో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటిలో 5000 మంది తో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా 8 లక్షల మందితో 5050 ప్రాంతాల్లో యోగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో గౌరవ ప్రధానమంత్రి మరియు గౌరవ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా 05 లక్షల మందితో రాష్ట్రవ్యాప్తంగా 02 కోట్ల మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లా ప్రజలందరూ ఈ యోగా కార్యక్రమంలో అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. అన్నమయ్య జిల్లాను యోగాంధ్ర కార్యక్రమంలోని యోగా శిక్షణలు, యోగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ల పంపిణీ తదితర, అంశాలలో మొదటి స్థానంలో నిలిపిన జిల్లా ప్రజలకు అభినందనలు తెలిపారు. మే 21 నుండి జూన్ 21 వరకు జరిగిన యోగా కార్యక్రమాలను స్ఫూర్తిగా మిగతా 2లో







## ప్రతి అంశంపై ప్రపంచస్థాయి పరిజ్ఞానం కలిగి ఉండాలి ఎమ్మెల్యే నల్లారి

**కేవి పల్లి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కంభం వారి పల్లి నేటి పోటీ ప్రపంచంలో ప్రతి అంశంపై ప్రపంచ స్థాయి విషయ పరిజ్ఞానం పెంపొందించు కోవాల్సిన అవసరం ఉందని పీలేరు నల్లారి ఎమ్మెల్యే కుమార్ రెడ్డి అన్నారు. శనివారం కంభం వారి పల్లి మండలం గ్యారంపల్లె గురుకుల పాఠశాలలో ఐసిఐసిఐ బ్యాంక్ ఫౌండేషన్ వారిచే 40 కంప్యూటర్లు మంజూరు చేసి ఏర్పాటు చేసిన కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యా సాంకేతిక పరంగా నైపుణ్యాభివృద్ధి దిశగా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందన్నారు. గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అవసరమైన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో అత్యధిక మార్పులు సాధించి ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందించి అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు కూటమి నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.



## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

### -యోగ సర్వరోగ నివారిణి

**-కూచివారి పల్లె యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**



**రాజంపేట,మేజర్ న్యూస్:**యోగా సంపూర్ణ ఆరోగ్యం ను అందించడంతో పాటు సర్వరోగ నివారిణిల పని చేస్తుందని రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం కూచి వారి పల్లి యోగ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి జగన్‌మోహన్‌రాజు మిగతా 2లో



సూర్య
www.suryaa.com
ఆదివారం
22 జూన్ 2025

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు



**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట మండలంలోని గుండ్లూరు గ్రామం చెయ్యేరు వంతెన పై శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కారు,లారీ,బైక్ ఢీ కొనగా,ఈఘటనలో బైక్ పై ఉన్న యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన యువకున్ని108 లో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మతిస్థిమితం లేని యువకుడు ఆత్మహత్య

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** ఓ యువకుడు మతిస్థిమితం లేక ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో వెలుగు చూసింది. మండలంలోని మర్రిమాకులపల్లి పంచాయతీ కు చెందిన కృష్ణమనాయుడు కుమారుడు భూపతి నాయుడు(30) మానసిక పరిస్థితి సరిగా లేక మంగళవారం తమ వ్యవసాయ బోరు వద్ద చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. శనివారం బోరు బావి వద్దకు పొలానికి నీరు వదలడానికి వెళ్లిన కుటుంబ సభ్యులకు భూపతి నాయుడు చెట్టుకు ఉరి వేసుకుని చనిపోయిన విషయం తెలుసుకొని పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక ఏఎస్ఐ నరసింహులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహానికి పంచనామా నిర్వహించి అనంతరం పోస్టుమార్టం నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## యోగా ధ్యానం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవచ్చు



**సుండుపల్లి మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ యోగ ధ్యానం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మండల పరిషత్ అధికారిసుధాకర్ రెడ్డి పేర్కొన్నారు ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు శివాలయం అంగన్వాడి పాఠశాల తో పాటు అన్ని సచివాలయాల్లో యోగా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక మానసిక ఒత్తిళ్లకు లోను కాకుండా ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరూ యోగ చేయాలని సూచించారు అనంతరం బిజెపి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ రామ జగదీశ్ స్వామి మాట్లాడుతూ ప్రతిరోజు అరగంట యోగాకు కేటాయించి ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు ప్రధానమంత్రి మోడీ విశాఖపట్నంలో యోగా కార్యక్రమానికి హాజరై ప్రపంచానికి తెలియజేయాలన్నదే ఆయన ఉద్దేశం ఉన్నారు యోగ ఆసనాల ద్వారా ఎంతో ఉపయోగముందని తెలియజేశారు అన్ని పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో యోగా కార్యక్రమం నిర్వహించడం చాలా మంచిదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ వైస్ ఎంపీపీ రెడ్డమ్మ ఈ వో పి ఆర్ డి సురేష్ బాబు రిటైర్డ్ పిఈటి శ్రీనివాసులు రెడ్డి సచివాలయాల్లో కార్యదర్శులు పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా ముగిసిన ఆంజనేయుని తిరుణాల

**సుండుపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ముడుంపాడు పంచాయతీ పింఛ ఆదినారాయణ రెడ్డి ప్రాజెక్టు కట్టపై వెలసిఉన్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి తిరుణాల ఉత్సవాలు శనివారం ఉదయం తో ఘనంగా ముగిశాయి స్వామివారికి శివరామపురం కు చెందిన వీరాంజనేయులు పుష్పాలంకరణ సేవ ఏర్పాటు చేశారు తిరుణాల ఉత్సవాల్లో భాగంగా గత మూడు రోజుల నుండి స్వామివారికి ఆకు పూజలు అభిషేకం నిర్వహించి శుక్రవారం సాయంత్రం కన్నుల పండుగగా వేద పండితులచే సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించి రాత్రి సంబేపల్లి మండలం వినాయక కోలాట బృందం వారిచే కోలాటం జంగిలి డాన్స్ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు అనంతరం మొక్కుబడుల్లో భాగంగా రంగురంగుల విద్యుత్ దీప అలంకరణ చే డప్పు వాయిద్యాల మధ్య బాణసంచా కాలుస్తూ కోలాటాలచే చాందిని బండ్లు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు శనివారం ఉదయం ఆకుల రాజగోపాల్ భోగి శెట్టి పద్మనాభం కంచన రాజన్న గుగ్గిళ్ళ శేషాద్రి వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు



## మహతి ఫార్మసీ కళాశాల అంతర్జాతీయ యోగ దినోత్సవం




మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : మదనపల్లె మండలం,సీటీఎం క్రాస్ రోడ్డు నందు గల మహతి కాలేజీ అఫ్ ఫార్మసీ (అటానమస్)లో శనివారం 11వ ఇంటర్నేషనల్ యోగ డేని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ బి.అమరనాథ్ రెడ్డి,సెక్రటరీ బి.శ్రీవాణి పాల్గొన్నారు. దాదాపు 653 మంది విద్యార్థులు యోగా డే నందు పాల్గొనడం విశేషమన్నారు. భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ అభివృద్ధి చేసిన కామన్ యోగ ప్రోటోకాల్ ప్రకారం ఆసనాలు వ్యాయామం మరియు ధ్యానాన్ని అనుసరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ యోగను ప్రతి విద్యార్థి అలవాటుగా చేసుకోవాలన్నారు. యోగతో ఏకాగ్రత,ప్రశాంతత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ప్రకాష్ రెడ్డి ఎన్ఎస్-ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.గోపి,అధ్యాపక బృందం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**(మొదటి పేజీ తరువాయి)**పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని అలాగే సకల రోగాల నివారణకు యోగ మంచి కార్యక్రమమని తెలిపారు. అలాగే యోగా గురువు బాబు యోగ విశిష్టతను వివరిస్తూ వివిధ ఆసనాల ప్రాముఖ్యతను ప్రజలకు సవి వివరంగా తెలియజేయడం జరిగినది. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ఉద్దేశంతో యోగేంద్ర కార్యక్రమంతో ప్రతి ఒక్కరిని యోగ వైపు నడిపించి ఆరోగ్యవంతులుగా చేయాలనే గొప్ప కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ యోగేంద్ర కార్యక్రమం రాష్ట్రం అంతట జిల్లా కేంద్రం లోను నియోజకవర్గస్థాయి మండల గ్రామస్థాయిలో ప్రతి ఒక్క చోట నిర్వహించేలా మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు చేపట్టడం చాలా అభినందనీయమని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కూచి వారి పల్లి గ్రామస్తులు ప్రజలు మరియు మహిళలు అధికారులు పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## ప్రతిరోజు యోగాను అభ్యసించాలి





**(మొదటి పేజీ తరువాయి)**తీసుకొని జిల్లా ప్రజలందరూ యోగాను ప్రతిరోజు అభ్యసించి మానసికంగా శారీరకంగా ఆధ్యాత్మికంగా పరిణితి చెందాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో కృషిచేసిన జిల్లా అధికారులకు, ఎంపీడీవోలకు ముఖ్యంగా రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, పిడిడిఆర్డిఏ సత్యనారాయణ, రాయచోటి మున్సిపల్ కమిషనర్ వాసు, మరియు జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగభూషణం లను ప్రత్యేకంగా అభినందించారు. అత్యంత ఉత్సాహంతో నెలరోజులుగా యోగ యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి, యోగాని ప్రజల జీవితంలో భాగస్వామ్యం చేసి శరీరక మానసిక ఆధ్యాత్మిక పరిణితి సాధించేందుకు కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ముందుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గార్ల ఆధ్వర్యంలో విశాఖపట్నంలో "వన్ నేషన్ వన్ హెల్త్" అనే థీమ్తో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రారంభ వేడుకల లైవ్ వీడియోను జిల్లా ప్రజలకు ఎల్ ఈ డి స్క్రీన్ ద్వారా అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, రాయచోటి మున్సిపల్ కమిషనర్ వాసు, రాయచోటి తాసిల్దార్ నరసింహా కుమార్, జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగభూషణం, పిడి డి ఆర్ డి ఏ సత్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, టిడిపి మరియు జనసేన పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.







సూర్య
www.suryaa.com
ఆదివారం
22 జూన్ 2025





## అంతిమ శ్వాస వరకు దేవుడు నాకు దానగుణం ప్రసాదించాలి

### -నూరుల్లా ట్రస్ట్ అధినేత అబ్దుల్ క్వారీ సుహాన్,,,,

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** అధిక సంఖ్యలో డబ్బు ఉన్న కోటీశ్వరుడు కూడా దేవుడు ముందు అల్పుడేనని జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ అధినేత అబ్దుల్ సుభహాన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మలకాటి పల్లి జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ లో నిరుపేదలకు ట్రస్ట్ అధినేత అబ్దుల్ సుభహాన్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈయన ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వ పింఛన్ రాని భర్త లేని వితంతువులకు, వికలాంగులకు, మౌజనులకు, ఒంటరి మహిళలకు, వృద్ధులు అయినటువంటి సుమారు వందమంది కి ఆయన ఆర్థిక సహాయాన్ని అందజేస్తుంటారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధినేత అబ్దుల్ సుభహాన్ మాట్లాడుతూ..దేవుడు ఇచ్చిన దానిలో పేదలకు సహాయం చేస్తే ఆ దేవుడి ఆశీస్సులు ఎప్పటికీ ఉంటాయని తెలిపారు. దేవుడు మనిషికి దాన గుణం అనే వరం ఇచ్చింది తాను చేసిన పాపాలను దానమనే పుణ్యకార్యం చేసి హరించుటకే అని చెప్పుకొచ్చారు.

## 30 లోపు జాయింట్ పట్టాదారులకు విభజన చేయించుకొనుటకు అవకాశం

**రామాపురం మేజర్ న్యూస్:** రామాపురం మండలం నందు రీసర్వే పూర్తి అయినటువంటి గువ్వలచెరువు, కల్పనాయుని చెరువు, నీలకంటరావుపేట, సుద్ధమల్ల, సరస్వతిపల్లి, చిట్లూరు, హసనాపురం, పొత్తుకూ రుపల్లి మరియు బండపల్లి గ్రామాలకు సంబంధించి వెబ్లాండ్ 2.0లో జాయింట్ పట్టాదారులుగా నమోదు అయిన భూ యజమానులకు వారి యొక్క భూములను విభజన చేయుటకు ప్రభుత్వం వారు నిర్దేశించిన రూ. 500/- రుసుమును పూర్తిగా మినహాయించి ఉచితముగా ఈ సేవను పొందుటకు అవకాశము కల్పించారని మండల తహసీల్దార్ పేర్కొన్నారు.దీనికి గాను కేవలం నామమాత్రపు దరఖాస్తు రుసుము రూ.50/- ను గ్రామ సచివాలయం నేందు చెల్లించి జూన్ 30లోపల దరఖాస్తు చేయించుకోవలసినదిగా కొరడమయినది. ఈ సదావకాశమును జాయింట్ పట్టాదారులు అందరూ ఉపయోగించుకొని జాయింట్ పట్టాలను విడివిడిగా విభజన చేయించుకోవలసినదిగా కోరడమైనది. దీనివలన ప్రభుత్వ సంక్షేమ పథకాలైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకములకు అర్హులుగా గుర్తించబడుతారాని తెలియజేయడమైనది.

## వివాహ శుభాకాంక్షలు తెలిపిన నేటి దినపత్రిక సూర్య ఇంచార్జ్ కిరణ్ కుమార్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూర రోడ్డులోని రాజ్ కన్వెన్షన్ హాల్ నందు కామిశెట్టి బద్రీనాథ్ గుప్త, ధనలక్ష్మీ గార్ల భీమరథ శాంతి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడింది. ఈ శుభకార్యానికి నేటి దినపత్రిక సూర్య ఇంచార్జ్ కిరణ్ కుమార్, చైతన్యశ్రీ వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జన్మదిన శుభాకాంక్షలు కేక్ కట్ చేసి అక్కడికి వచ్చిన వారికి పంచి పెట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్నేహితుల్ను బంధువులు మొదలగువారు పాల్గొని అందరూ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించండి : డాక్టర్ ప్రకాష్

**సిద్ధవటం మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన సిద్ధవటం ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, కార్యక్రమంలో భాగంగా శనివారం వైద్యశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలు తొలగింపు చేపట్టి పర్యావరణం,పెంచేందుకు మొక్కలు నాటారు ఈ సందర్భంగా వైద్య అధికారి డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పిచ్చి మొక్కలు తొలగింపు చేపట్టి పర్యావరణం పెంచేందుకు మొక్కలు నాటామని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించి, మాస్కులు ధరించాలని కలుషిత త్రాగునీరు తాగడం వల్ల సీజన్ వ్యాధులు వ్యాప్తి చెంది అవకాశము ఉందని ఉన్న నీటిని శుభ్రంగా పెట్టుకొని కాంచి చల్లార్చి త్రాగునీరు త్రాగ లని తెలిపారు వ్యక్తి గత పరిశుభ్రత పూర్తిగా ఆరోగ్యవంతులుగా ఉండాలని ప్రతి ఒక్కరూ పర్యావరణం పెంచేందుకు మొక్కలు నాటాలని తెలిపారు. వైద్యాధికారులు, శివాని, మురళీమోహన్, ఫార్మసీ, నాగరాజు, హెడ్ నర్స్ అరుణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## యోగాడే లో పాల్గొన్న బిజెపి మండలాధ్యక్షుడు సాయం శ్రీధర్






**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం రెడ్డివారిపల్లి గ్రామ సచివాలయంలో బిజెపి మండలాధ్యక్షుడు సాయం శ్రీధర్ పాల్గొని 2025 సంవత్సరంలో జూన్ 21వ తేదీ అంటేనే ప్రపంచానికే ప్రత్యేకమైన రోజు, ప్రాచీన భారతదేశ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీకైనటువంటి యోగ విద్యను ప్రపంచానికి పరిచయం చేసిన రోజు ఈరోజు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మనిషి యొక్క ఆరోగ్య, స్థితిగతులకు అనుకూలమైన, ఆరోగ్యమైన, ఆమోదయోగ్యమైన, ఈ యోగ అను ప్రాచీన ఋషి సంపదను ప్రపంచంలోని మానవాళికి చేరువ చేయాలన్న దృఢ సంకల్పంతో, జగమెచ్చిన జనహృదయనేత శ్రీ నరేంద్ర మోడీ గారు 11 సంవత్సరాల క్రిందట ప్రవేశపెట్టిన ఈ యోగ దినోత్సవాన్ని ప్రపంచ స్థాయిలో జరుపుకోవడం మన భారతదేశం యొక్క గొప్పతనానికి ప్రతీక. ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యోగాంధ్ర అను నామంతో వరల్డ్ రికార్డ్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు దక్కించుకోవడం మన ఆంధ్రప్రదేశ్ సాధించిన విజయంగా చెప్పవచ్చు. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం కోడూరు మండల పరిధిలోగల రెడ్డివారిపల్లి గ్రామ సచివాలయంలో ఈరోజు ఈ యోగా దినోత్సవం జరుపుకోవడం అందులో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సాయం శ్రీధర్ , మరియు కాళప్పగారి రాము, కుంభకోణం సాయి ఆచారి ,దరిసా వెంకటరెడ్డి, మరియు సచివాలయ సిబ్బంది, డ్వాక్రా సంఘాలు, ఆశా వర్కర్లు, ఉపాధి హామీ శ్రామికులు, వెలుగు మహిళలు, అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.





## సర్వ మానవాళి మానసిక ప్రశాంతతకే యోగ

**సంబేపల్లి మేజర్ న్యూస్:** భారతీయ ఋషి పతంజలి మహర్షి ప్రపంచానికి అందించిన సనాతన ఆరోగ్య మరియు ఆధ్యాత్మిక విద్య ద్వారా ప్రపంచం లోని సర్వ మానవాళి మానసిక ప్రశాంతి తో ఆయురారోగ్యాలతో శాంతియుత వాతావరణంలో జీవించడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీడీవో రామచంద్ర తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ ప్రధానోపాధ్యా యులు రామకృష్ణ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారులు, విద్యార్థులు, ప్రజలు, ఉపాధ్యాయులు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో సచివాలయాల నందు యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని వారం రోజులుగా మా పాఠశాల విద్యార్థులతో సాధన చేయించామన్నారు. ఉదయం 6 గంటల నుండి 8 గంటలవరకు సూర్య నమస్కారాలు, ప్రాణాయామము, భుజంగాసనము, వృక్షాసనము, మయూరాసనం, త్రికోణాసనము, చక్రాసనం, ధ్యానము మొదలగు యోగాసనాలు చేశారు.



### వాసవి కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమం

**సిద్ధవటం మేజర్ న్యూస్:** ప్రపంచ యోగా దినోత్సవ సందర్భంగా సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల వాసవి ఇన్స్టిట్యూట్ అఫ్ ఫార్మసిటికల్ కళాశాల లో పెద్దపల్లి గ్రామ సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో యోగా నిష్ణాతులు కళాశాలప్రిన్సిపాల్ డాక్టర్, యం ప్రదీప్ కుమార్, అధ్యాపకులు , విద్యార్థిని విద్యార్థులు కలిసి యోగా కార్యక్రమం దిగ్విజయం గా పాల్గొన్నారు. యోగా నిష్ణాతులు యోగా యొక్క విశిష్టత ని విద్యార్థిని విద్యార్థుల కి వివరించారు.



## తమ్ముడి భార్యపై అన్నదాడి



**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్:** రాజంపేట రామ్ నగర్ లో దారుణం చోటుచేసుకుంది. మృతి చెందిన తమ్ముడి భార్య రాజబోయన రాజేశ్వరి (42)ని అందరూ చూస్తుండగా చితక బాదిన బావ జనార్ధన్,వారి పిల్లలు సూర్య ప్రకాష్ (20) దామిని (11) లపై కూడా దాడి చేసినట్లు రాజేశ్వరి వాపోయింది. గత నెలలో కువైట్ నుంచి వస్తూ విమానంలో బాధితురాలి భర్త రాజ బోయిన మనోహార్ మార్గ మధ్యలో గుండె పోటుతో మృతి చెందా డు. ఆస్తి లో భాగం కోసం ఈ గొడవ దాడి చేసినట్లు బాధితురాలి ఆరోపణ. పట్టణ పోలీసులకు రాజేశ్వరి ఫిర్యాదు.



# విశ్వమంతా పరిపూర్ణ ఆరోగ్యంతో, శాంతితో ముందుకు సాగాలన్నదే యోగ దినోత్సవ సంకల్పం



## అంతర్జాతీయ యోగా దినోత్సవం - పోతు గుంట రమేష్ నాయుడు

**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేటలోని బిబిఎన్ పల్లి గ్రామంలో నేడు అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రామస్తులుతో కలిసి యోగాలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ "ఒకే భూమి... ఒకటే ఆరోగ్యం కోసం యోగ" అనే సంకల్పంతో ప్రతి ఏడాది యోగ దినోత్సవాన్ని జరుపుకోవడం, యోగ దినోత్సవంలోని అసలైన అంతరార్థాన్ని ఆవిష్కరించుకోవడమే. మనమంతా ఇదే సంకల్పాన్ని తీసుకుని వసుధైవ కుటుంబ భావనతో ముందుకు సాగాలి. అంతర్జాతీయ యోగ దినోత్సవం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది యోగ మార్గాన్ని సాధన చేస్తూ ముందుకు సాగుతున్నారు.

విదేశీయులంతా యోగ మార్గాన్ని తలకెత్తుకుని ముందుకు సాగుతుంటే, ఈ నేల మీద పుట్టిన మనం యోగ మార్గానికి ఇంకెంత గౌరవం ఇవ్వాలో ఒక్కసారి ఆలోచించించి, యోగ మార్గాన్ని అను సరించుదాం... ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మొల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు సిద్ధిక్ బాపనయ్య నాయుడు కొండయ్య నాయుడు మేడికొండ రవికుమార్ గుండయ్య నాయుడు స్థానిక సచివాలయ సిబ్బంది మణిదీప్ హరికృష్ణ ఉపాధ్యాయులు మాదాలస భారతి స్వర్ణలత చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ ప్రశాంతత లభించడమే యోగా లక్ష్యం...



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం గ్యారంపల్లి గ్రామం గురుకుల పాఠశాలలో పాఠశాల సిబ్బంది విద్యార్థులతో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఆయన మాట్లాడుతూ యోగా ఆసనాలతో స్థిరంగా ఉండడం, అవయవాలకు మనసుకు మధ్య సమన్వయం మెరుగు పడుతూ, ఏకాగ్రత పెరుగుతుందని ఆయన అన్నారు. యోగాసనాలు, ధ్యానము, ప్రాణాయామం సాధన చేయడంతో మనిషి మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ ప్రశాంతత లభించడమే యోగా ప్రధాన లక్ష్యమని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 11వ ప్రపంచ యోగాదినోత్సవంసందర్భంగా,యోగాఆసనాలతోఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చాలని ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఆశయమని ఆయన తెలిపారు. శరీరం, ఆత్మల కలయిక దేహాన్ని చైతన్య పరిచి, మనసుకు ఉత్తేజాన్ని కలిగించి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడం యోగాఅన్నారు. భారతీయులకువారసత్వంగా వచ్చిన సంపద లాంటి దని,రకరకాల ఆసనాలు కలిగిన ప్రాచీన విద్య, అమూల్యమైన వరాన్ని భారతదేశం ప్రపంచానికి పరిచయం చేసిందని ఆయన అన్నారు.

# జ్యోతి గ్రామంలో యోగాంధ్ర కార్యక్రమం : టిడిపి మండలఅధ్యక్షులు మోహన్ రెడ్డి





**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలంలోని జ్యోతి గ్రామం లో శనివారం ఉదయం గ్రామ పాఠశాల నందు పిల్లలు, గ్రామస్తులు ఉపాధ్యాయులతో కలిసి యోగాసనాలు, మెడిటేషన్ నిర్వహించిన టిడిపిమండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు,విద్యార్థులు,పలువురుటిడిపినాయకులు పాల్గొన్నారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ యోగా అనేది దేహానికి, మనసుకు ఎంతో దృఢమును చేకూరుస్తుందని కరోనా వచ్చిన తర్వాత అనారోగ్యం పాల వుతున్నఎంతోమందికి ఈ యోగా ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూతప్పనిసరిగాఉదయంపూటఅర్ధగంటనుంచి గంట వరకుయో గాసనాలు,మెడిటేషన్‌చేయాలనిఅన్నారు. తద్వారాకచ్చితం గా ఆసుపత్రి ఖర్చులు మిగులుతాయని ఆయన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు

# మంగంపేట సచివాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం





**ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్ :** ఓబులవారిపల్లె మంగంపేట సచివా లయంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రజలందరూ సంఘీభావంగా సంఘటితంగా కలిసి రాగా సఫలీకృతంగా జరిగింది. వేల సంవత్సరాల నాటి భారతీయ సంస్కృతికి తార్కానమైన ఆరోగ్య ప్రదాయిని యోగా 2500 సంవత్సరాలకు పూర్వం మహనీయులు పతంజలివివిధ వేదాలు గ్రంథాల్లోని యోగా సూత్రాలను క్రోడీకరించి మానవాళికి అందజేశారు. ఇటువంటి మహత్తర ఆరోగ్యప్రదాయ మైనటువంటియోగానిభారతదేశానికిమాత్రమేకాకుండా ప్రపంచంలోనే యావత్ ప్రజానీకానికి అందాలని కృషిచేసిన శ్రీ నరేంద్ర మోడీ కృషి ఫలించియోగానిఅంతర్జాతీయయోగాదినోత్సవంగా జరుపుకుంటున్నా ము. యోగాన్నిఆచరిద్దాం,మానసికశారీరకఆరోగ్యాన్ని సాధిద్దాం. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఒక మొక్కను నాటడం జరిగింది.

# పుల్లంపేటలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** పుల్లంపేట మండలం పుల్లంపేట ఎస్బివిడి గ్రౌండ్‌నందుఅంతర్జాతీయ యోగా దినోత్స వంసందర్భంగామెగాయోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు పుల్లంపేట మండల ప్రత్యేక అధికారి ప్రసన్నకుమార్ ,పుల్లంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. జయశ్రీ , పుల్లంపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి,మండల విద్యాశాఖ అధికారి చక్రధర్ రాజు , ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ దినేష్ , ఇతరఅధికారులు, డ్వాక్రా సభ్యులు, ప్రజలు, ఎస్బివి డి స్కూల్ కళాశాల యాజమాన్యం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగినది. మాస్టర్‌ట్రైనర్ ఆధ్వర్యంలో యోగ ప్రోటోకాల్ ప్రకారం ఆసనాలు వేయించడం జరిగినది.

# యోగాతో ఆరోగ్యం ఆనందం ఆహ్లాదం




**నందలూరు,మేజర్ న్యూస్ :** యోగ సాధన తో ప్రతి ఒక్కరిలో ఆరోగ్యంతో పాటు ఆనం దం ఆహ్లాదం ఏర్పడతాయని మాజీ జడ్పిటిసి సభ్యులురాజంపేటజనసేన పార్టీ నాయకులు యల్లటూరుశివరామరాజుతెలిపారు శనివా రం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లె శ్రీ అన్నమా చార్య అకాడమీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో కరస్పాం డెంట్ మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ డైరెక్టర్లు ఏనుగుల బాలాంజనేయులు, సమ్మెట ఉమామహేష్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. యోగా అనేది నిత్యజీవితం లో ఒక భాగమై అందరి జీవనశైలిగా మారాలని ఆయన తెలిపారు , యోగాతో విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి చురుకుతనంతోపాటు క్రమశిక్షణ పెంపొందించాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగా సంతులిత మానవ జీవనానికి మార్గదర్శనీయం

## - మిట్స్ కళాశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జూన్ 21న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ యోగాను మన రోజువారీ జీవన శైలిలో భాగంగా చేసుకోవడం వల్ల శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపడి ఆధ్యాత్మిక ప్రగతికి మార్గం చూపుతుంద న్నారు. మన దేశ ప్రధాని మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని మదన పల్లె,హార్సిలీహిల్స్ మిట్స్ కళాశాల ప్రాం గణాల్లో మే-21 నుండి జూన్-21 వరకు నిర్వహించారు. కళాశాల యోగా ట్రైనర్ డాక్టర్ దామోదరం మాట్లాడుతూ యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు,సంతులిత జీవనానికి మార్గదర్శకమని పేర్కొని,విద్యార్థులకు అధ్యా పకులకు యోగాసనాలుప్రాణాయామాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.రాజేష్,మంజు విక్రమ్, అసిస్టెంట్ ఫిసికల్ డైరెక్టర్ డాక్టర్ దామో దరన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## మామిడి రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు

జెసి ఆదర్శ రాజేంద్రన్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గంలోని మామిడి రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రతి రైతు మామిడి సీజన్ అయిపోయేంతవరకు ప్రభుత్వం తోతాపురి మామిడి కి నాలుగు రూపాయలు చొప్పున సబ్సిడీ అందిస్తుందని, ముఖ్యంగా వ్యవసాయ రైతులు ఎటువంటి దిగులు చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ముఖ్య ంగా ప్రభుత్వం మామిడి రైతులకు అండగా ఉంటుందని ఆయన అన్నారు. కాపు ఉన్నంతవరకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరగా ఇస్తుందని అన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం సీరియస్ గా తీసుకొని వారికి ఎటు వంటి అన్యాయం జరగకుండా చూస్తుందని జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్ అన్నారు.అనంతరంశెట్టిగుంటలోఉన్నమామిడి పండ్ల జ్యూస్ ఫ్యాక్టరీకి ఆయ న వెళ్లిపోయారు. వీరి వెంట రైల్వే కోడూరు తాసిల్దార్ అమర్నాథ్, ఎంపీడీవో నాగార్జున, కోడూరు ఉద్యాన వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## యోగా చేస్తే మన ఆరోగ్యానికి సంతృప్తి

– సాయి బాలాజీ పాఠశాల అధినేతలు



**రైల్వే కోడూరురూరల్ మేజర్ న్యూస్** : రైల్వే కోడూరు పట్టణంలోని కామ శెట్టి నగర్ లో ఉన్న శ్రీ సాయి బాలాజీ పాఠశాల అధినేతలు పోకల బాబు ఉప్పలపాటి శ్రీనివాసరాజుల ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా యోగా నిర్వాహకుడు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో చిన్నారులకు యోగ అభ్యసనం నిర్వహించి వారికి చక్కటి బోధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్క పాఠశాల విద్యార్థిని ఇదే యోగాను నిర్వహిస్తే ఆరోగ్యం చక్కగా ఉంటుందని చిన్నారులు ఈ కార్యక్రమం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని అన్నారు .ఈ కార్యక్రమంలో దాదాపు పాఠశాలకు చెందిన వందలాదిమంది చిన్నారులు పాల్గొని యోగ పట్ల వారు చేసిన వినూత్న యోగాను చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళ్యాణి వనజాక్షి శివకుమార్ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత,శారీరక వికాసం

– టిడిపి మాజీ కౌన్సిలర్ తలారి రాధ వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** యోగ నిత్యజీవితంలో భాగం కావాలని టిడిపిమాజీ కౌన్సిలర్ తలారి రాధ పిలుపునిచ్చారు.మదనపల్లె శాసనసభ్యులు షాజహాన్ బాషా ఆదేశాల మేరకు శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక 24వ వార్డు పరిధిలోని గాంధీపురం నందు సచివాలయ సిబ్బంది వార్డ్ ప్రజలతో కలిసి యోగాసానాలు.ఈ సందర్భంగా తలారి రాధ మాట్లాడుతూ ప్రతిరోజు యోగ చేయడం ఆరోగ్యానికి మంచిదన్నారు.మానసిక ఒత్తిడి తగ్గించడానికి, ప్రశాంతమైన జీవనానికి యోగ ఒక సాధనం అన్నారు.యోగ చేయడం వలన కలిగే ప్రయోజనాలను,లాభాలను ప్రజలకు వివరించారు.అదేవిధంగా విశాఖ పట్నంలో నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీ మంత్రి నారా లోకేష్ తదితర ప్రముఖులు ప్రజలతోకలిసియోగాసనాలువేయడంఅరుదైన ఘట్టమన్నారు.ప్రపంచ దేశాల కు యోగాను పరిచయం చేసిన ఘనత భారతదేశానికే దక్కుతుందన్నారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : యోగ సర్వరోగ నివారిణి

సిద్ధవటం తహశీల్దార్ ఆకుల తిరుమల బాబు



**సిద్ధవటం మేజర్న్యూస్** : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా సంపూర్ణ ఆరోగ్యంను అందించడంతో పాటు సర్వ రోగ నివారిణిల పని చేస్తుందని సిద్ధవటం తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు తెలియజేశారు.శనివారం ఉదయం భాకరాపేట జడ్పీ హైస్కూల్ నందు జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం తిరుమల బాబు మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని అలాగే సకల రోగాల నివారణకు యోగ మంచి కార్యక్రమమని తెలిపారు. ప్రతిరోజు ఉదయం కొంత సమయాన్ని యోగాకు కేటాయి ంచడం వల్ల మంచి ఆరోగ్యం పొందుతారని అలాగే యోగా గురువు యోగ విశిష్టతను వివ రిస్తూ వివిధ ఆసనాల ప్రాముఖ్యతను విద్యార్థినీ విద్యార్థులకు ప్రజలకు సవి వివరంగా తెలియ జేయడం జరిగినది. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరి ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ఉద్దేశ ంతో యోగాంధ్ర కార్యక్రమంతో ప్రతి ఒక్కరిని యోగవైపునడిపించి ఆరోగ్యవంతులుగా చేయాలనే గొప్పకార్యక్రమాన్నివారన్నారు హై స్కూల్ హెచ్ఎం లక్ష్మీ కేశమ్మ మాట్లాడుతూ యోగ ప్రతిరోజు చేయడం వల్ల ఆరోగ్యవంతులుగా ఉంటారని ప్రతి ఒక్కరూ రోజుకు కొంత సమయాన్ని యోగా కేటాయించాలని యోగా చేయడం వల్ల ఆరోగ్యవంతులుగా ఉండడం జరుగుతుందన్నారు, సి హెచ్ ఓ రాహుల్ మాట్లాడుతూ యోగా





చేయడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యం వంతులుగా ఉంటారని వారన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి , ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, హెల్త్ సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది, గ్రామస్తులు ప్రజలు మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# విశ్వం పాఠశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

– హాజరైన విద్యాసంస్థల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి





**కురబలకోట,మేజర్ న్యూస్ :** విశ్వం స్కూల్ (సీబీఎస్ఈ) నందు శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా మరియు ఆనందంగా జరపుకున్నారు.ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహించబడింది.ఈ వేడుక ద్వారా విద్యార్థుల్లో ఐక్యత,నియమశీలత మనశ్శాంతి పట్ల అవగాహన పెంచడాన్ని లక్ష్యంగా చేసుకున్నారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల శారీరక విద్యావిభాగం సమగ్రంగా ప్రణాళికతో నిర్వహించింది.యోగ యొక్క ప్రాముఖ్యతను మరియు ప్రయోజనాలను వివరిస్తూ పోస్టర్లు,ప్రకటనలు మరియు సోషల్ మీడియా ద్వారా విద్యార్థులకు ముందుగానే సమాచారం అందించారు.పాఠశాల అసెంబ్లీ యోగా థీమ్ అలంకరణలతో అందంగా ముస్తాబు చేయబడింది మరియు శాంతియుత వాతావరణాన్ని సృష్టించారు.యోగా సెషన్ను అనుభవజ్ఞులైన ఇన్స్ట్రక్టర్లు మరియు శారీరక విద్య గురువు నడిపించారు.వారు విద్యార్థులకు వివిధ ఆసనాలు,శ్వాస వ్యాయామాలు ధ్యానం టెక్నిక్లను నేర్పించారు.సెషన్ ప్రారంభంలో యోగా గురించి సంక్షిప్తంగా పరిచయం చేసి,దాని ప్రయో జనాలను వివరిం చారు.అనంతరం వార్మప్ వ్యాయామాలతో మొదలుపెట్టి, తరగతి 5 నుండి 9 వరకు విద్యార్థులు సూర్యనమస్కార,భుజంగాసన,వృక్షాసన వంటి ఆసనాలను అభ్యాసించారు.హైస్కూల్ విద్యార్థుల బృందం సంగీతానికి అనుగుణంగా యోగా ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు మరియు ఉపా ధ్యాయుల నుండి గొప్ప స్పందన లభించింది.అందరూ అనుకూలమైన దుస్తుల్లో,సంపూర్ణ నిబద్ధత మరియు ఏకాగ్రతతో యోగా చేశారని పేర్కొన్నారు.ఈ యోగా సెషన్ ద్వారా విద్యార్థులకు అనేక ప్రయో జనాలు లభించాయి.ఇది వారి దేహ సౌష్టవం,సంతులనం మరియు ఏకాగ్రతను మెరుగుపరిచింది.శ్వాస వ్యాయామాలు మరియు ధ్యానం,టెక్నిక్, ఒత్తిడి మరియు ఆందోళనను తగ్గించడంలో సహాయపడ్డాయి.తద్వారా సమగ్ర ఆరోగ్యాన్ని ప్రోత్సహించాయి.అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక విజయవంతంగా ముగిసింది.పాల్గొన్న వారి నుండి విశేషమైన ప్రశంసలు లభించాయి.భవిష్యత్తులో యోగా అభ్యాసాన్ని సాధారణ పాఠ్యాంశంగా తీసుకొని విద్యార్థుల శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే విధంగా పాఠశాల ప్రణాళికలు రూపొందించనుంది.ఈ సందర్భంగా విశ్వం విద్యా సంస్థల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల్లో శారీరక ఆరోగ్యం పట్ల ప్రాముఖ్యత కలిగించడం మనందరి బాధ్యతని తెలిపారు.యోగా దినోత్సవం విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# వెలుగు సంస్థలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థలో దేశ ప్రధానమంత్రి మరియు రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు మరియు మినిస్ట్రీ అఫ్ సోషల్ జస్టిస్ (డీడీఆర్ఎస్) మరియు నేషనల్ ట్రస్ట్ వారి ఆదేశాల మేరకు వెలుగు సంస్థ సెక్రటరీ యం. ఉదయ్మోహన్రెడ్డిఆధ్వర్యంలో11వ అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా శనివారం వెలుగు ప్రత్యేక పాఠశాల గరుండ సెంటర్ నందు సూర్యోదయంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లి తాలూకా సి.ఐ.కళావెంకటరమణ హాజరు విచ్చేయగా వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి ఘనస్వాగతం పలికారు.ముందుగా వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనాకుమారి పర్యవేక్షణలో యోగప్రార్థనతో ప్రారంభించి వివిధ రకాల యోగాసనాలను చేయించి,యోగా శాంతిమంత్రతో ముగించారు.ఈ సందర్భంగా సి.ఐ కళావెంకట రమణ మాట్లాడుతూ యోగా మాసోత్సవాల్లో భాగంగా నేడు 21న జరిగే చివరి రోజు నిర్వహి ంచబడుచున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి తనని ముఖ్య అతిథిగా ఆహ్వా నించడం నాకెంతో సంతోషంగా ఉందనీ, ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో కొంత సమ




యం కేటాయించాలనీ,ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యంకాపాడుకోవాలనితెలియజేశారు. అనం తరం సీఐని శాలువాతో సత్కరించి మొమెంటోను అందజేశారు.అదేవిధంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా,సికింద్రాబాదులోని కన్హా శాంతి వనంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్స వ కార్యక్రమంలో వెలుగు ప్రత్యేక పాఠశాలలోని దివ్యాంగులైనఅక్షయ,సుమియా,హాజీర మధు లత, చరణ్ ,అఖిల్ గన్యా పాల్గొని యోగా ప్రద ర్శన ఇవ్వడంజరిగింది.ఈకార్యక్రమంలో యోగ మాస్టర్ అనితలక్ష్మి,వెలుగుకన్వీనర్ భాగ్యలక్ష్మి,ఈసీ మెంబర్ సుజాత,వార్డెన్స్వీటీ,టీచర్ వసుం ధరమ్మ,తాలూకా సి.ఐకళావెంకటరమణ,వెలుగుసెక్రటరీ యం. ఉద య్మోహన్రెడ్డి,ప్రిన్సిపాల్ పి.లీనాకుమారి, సోష ల్వర్కర్యం.గీత,వెలుగుసిబ్బంది పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో యోగ ఆంధ్రకు విశేష స్పందన : ఎంపీడీవో జెట్టి సుజాత ఆధ్వర్యంలో గ్రాండ్ సక్సెస్

**– ఒంటిమిట్ట ఎంపీపీ నల్ల గుండు లక్ష్మీదేవి నల్ల గుండు సుబ్బారెడ్డి అధ్యక్షతన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం**



**ఒంటిమిట్ట ,మేజర్ న్యూస్ :** ఆరోగ్యానికి పునాది యోగాఒంటిమిట్ట కోదండరామ సన్నిధిలో అంత ర్జాతీయ యోగా దినోత్సవం అంతర్జాతీయ యోగా దినోత్సవం రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండముని సన్నిధిలోని దక్షిణ వైపు ఉన్న పార్కులో శనివారం ఉదయం యోగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అన్ని వయసులవారు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు నల్లగొండు లక్ష్మీదేవిఎంపీపీప్రతినిధినల్లగొండు వెంకట సుబ్బా రెడ్డి తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘం చైర్మన్ వైస్ చైర్మన్ లు పాటూరు గంగిరెడ్డి కట్టా యాదయ్య బిజెపి మండలాధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య తా హసిల్దార్ దామోదర్ రెడ్డి ఎంపీడీవో సుజాత ఈవో పీఆర్డి ప్రసాద్ ఎంఈఓ వెంకటసుబ్బయ్య డాక్టర్ అరుణ జ్యోతి ప్రభుత్వ వైద్య సిబ్బంది ఉపాధి విద్యాశాఖ ప్రధాన అర్చకులు వీణ రాఘవాచారి టీడీపీ సిబ్బంది పంచాయతీ సిబ్బంది శ్రీసాయి భారతి స్కూల్ ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థులు ఉపాధ్యాయులు యోగ ట్రైనర్స్ కృపాకర్ సౌమ్యశ్రీ తదితరులుపాల్గొన్నారుఈసందర్భంగా స్పెషలా ఫీసర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ యోగా మనిషి శారీరకమానసికఆరోగ్యాన్నికాపాడే సాధన అన్నారు రోజువారి జీవితంలో యోగా భాగం అయితే ఎన్నో వ్యాధులు దూరం అవుతాయి అన్నారు ముఖ్యంగా నేటి యువత యోగ పై ఆసక్తికరచడం అభినం దనీయమన్నారు ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి గ్రామంలో ప్రతి పాఠశాలలో వివాహకార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు యోగ ట్రైనర్లు కృపాకర్ సౌమ్యశ్రీ పావని తదితరుల ఆధ్వర్యంలో ప్రాథమిక ఆసనాలు శ్వాస నియంత్రణ పద్ధతులు ధ్యానం వంటి అంశాలు ప్రదర్శించారు పిల్లలనుంచి పెద్దల వరకు యోగా చేసే పద్ధతులు ఆచరణలో చూపించి అందరికీ పేరన కలిగించాయి ఈ కార్యక్రమంలో రాగి జావా బిస్కెట్లు పాల్గొన్న వారికి అందించారు.



## అండర్-19 కడప జిల్లా క్రికెట్ జట్టు నందలూరు బాలికలు

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు క్రికెట్ సబ్ సెంటర్ నుండి ఉమ్మడి కడప జిల్లా అండర్ 19 జట్టుకు రాజంపేట కేంద్రీయ విద్యాలయంకు చెందిన మోహన వైష్ణవి బౌలింగ్ అల్రౌండర్ గాను,రిషిత మీడియం ఫాస్ట్ బౌలింగ్‌విభాగంలోసెలెక్ట్ కావడం జరిగినది. వీరు ఇద్దరు కూడా నందలూరు క్రికెట్ సబ్ సెంటర్ లో నిరంతరం కృషి తో ఇంఛార్జి కోచ్ గయాజ్, కోచ్ ఫిరోజ్ ఖాన్ లోడీ, ఫిజికల్ ట్రైనర్ శివ కోటి ల శిక్షణ లో శిక్షణ పొందుతూ అనతికాలంలోనేమంచిప్రతిభకనబరచికడప జిల్లా జట్టుకు తొలిప్రయత్నంలోనేఎంపికకావడం జరిగినది, తమ కేంద్రీ య విద్యాలయం అమ్మాయిలుయన్నికైనందుకు ప్రిన్సిపల్, పిఈటిరాహుల్‌కోచ్‌లు, ప్రెసిడెంట్ భరత రెడ్డి కి, సెక్రెటరీ రెడ్డి ప్రసాద్‌కి, డిసి ఓ ఖాజా మైనుద్దీన్ కి ఉమెన్ క్రికెట్ కో ఆర్డినేటర్ విష్ణు మోహన్ కి ధన్యవాదాలు తెలిపారు.



## ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లను అరికట్టాలి

**– బీవైఎస్ ఆధ్వర్యంలో డీవైఈఓకి వినతి**




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అధిక ఫీజులు వసూలు చేస్తున్న పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠ శాలలపైచర్యలుతీసుకోవాలనిబహుజన యువసేన (బివైఎస్) ఆధ్వర్యంలో శనివారం స్థానిక డీవైఈవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.విద్యను వ్యాపారంగా మార్చి అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను దోపిడీ చేస్తూ,నియమ నిబంధన లకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని లోకేశ్వర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ మదనపల్లి పరిధిలో చాలా ఎక్కువగా ప్రైమరీ స్కూల్స్ (ప్లే క్లాస్ నుండి ఫస్ట్ క్లాస్) ప్రారంభించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎల్.కే.జీ పిల్లలకు రూ.35,000 నుండి రూ.50,000 వేల వరకు ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారన్నారు. ఫీజులు పేరుతోనే కాకుండా స్నాక్స్ మరియు యాక్టివిటీస్ పేరుతో వేరుగా డబ్బులు వసూలు చేస్తున్నారని,ప్రభుత్వం వారు ప్రత్యేకంగా ఒక ఫీస్ స్ట్రక్చర్ జీవోను ఇంప్లిమెంట్ చేసి అన్ని స్కూళ్లలో నిర్ణయించిన ఫీజులతోనే పాఠశాలలను నడపాలని ఎందుకు చట్టం తీసుకురారని ప్రశ్నించారు.మదనపల్లి పరిధిలో చాలా స్కూల్స్ ప్రభుత్వ నియమ,నిబంధనలకు విరుద్ధంగా స్కూల్స్ నడుపుతున్నారని చాలా స్కూల్స్ సర్టిఫైడ్ స్టాప్ లేదు,ప్రభుత్వ నిబంధనలు ప్రకారం (1 నుండి 5) తరగతులకు చదువు చెప్పాలి అంటే (టీటీసీ) కోర్సును పూర్తి చేసిన వారిని నియ మించాలని,అలాగే (6 నుండి 10) తరగతులకు చదువు చెప్పాలంటే కచ్చితంగా బి.ఈడి కోర్స్ పూర్తి చేసిన వారిని నియమిం చాలన్నారు.కానీ చాలా స్కూల్స్ నందు సర్టిఫైడ్ స్టాప్స్ ఉండారని, అలాగే ప్రభుత్వ నియమ,నిబంధనలు ప్రకారం ఒక తరగతికి ఎంత ఫీజు వసూలు చేయాలో అంత ఫీజు కాకుండా వారికి నచ్చినట్టు వేలకు వేలు ఫీజులను వసూలు చేస్తూ తల్లిదండ్రులను విద్య పేరుతో దోపిడీ చేస్తున్నారన్నారు.మరీ ముఖ్యంగా ప్రభుత్వ నియమ,నిబంధనలు ప్రకారం స్కూల్స్ నందు స్టేషనరీ కానీ,యూనిఫామ్స్ కానీ అమ్మకూ డదు,కానీ ప్రతి పాఠశాలలో కూడా అమ్ముతూ వారికి నచ్చిన రేట్లు పెట్టుకొని డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.మరీ ముఖ్యంగా చాలా పాఠశాలల్లో పిల్లలకు ప్లే గ్రౌండ్స్ కానీ ల్యాబ్స్ కానీ లేవు,అలాగే చాలా స్కూల్స్ నందు ఫైర్ సేఫ్టీ పాటించకుండా స్కూల్స్ నడుపుతున్నార న్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించ బడుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీవైఎస్‌నాయకులుహరీష్,హరికృష్ణ,జిలాని బాషా, శశి కుమార్, వినయ్,శ్రీధర్,సద్దల హరి, శ్రీనివా సులు,రమేష్,నిజాం,కుమార్,సాయి ,బ్రహ్మ, సం తోష్,శశి,తేజ,సుధాకర్‌తదితరులు పాల్గొన్నారు.

## చెర్రీస్ అకాడమీలో యోగా దినోత్సవం : విద్యార్థుల అద్భుత ప్రదర్శన

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ యో గా దినోత్సవాన్ని పురస్కరించుకుని, చెర్రీస్ అకా డమీ విద్యార్థులు శనివారం అద్భుతమైన యోగా కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని, యోగా పట్ల తమకున్న అవగాహనను, నైపుణ్యాన్ని ప్రద ర్శించారు.ఈ కార్యక్రమాన్ని రాజంపేట పట్టణం లోని చెర్రీస్ అకాడమీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ప్రారంభంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, కరస్పాండెంట్ ఆర్ ప్రేమలతలు యోగా ప్రాము ఖ్యతను గురించి వివరించారు. శారీరక, మానసిక



ఆరోగ్యానికి యోగా ఎంత అవసరమో, విద్యార్థులు తమ దైనందిన జీవితంలో యోగాను ఎలా భాగం చేసుకోవాలో తెలియజేశారు. విద్యా ర్థులలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిం చడానికి ఇటువంటి కార్యక్రమా లను భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులు వివిధ రకాల ఆసనాలను ప్రదర్శిం చారు. చిన్న తరగతుల విద్యార్థులు సరళమైన ఆసనాలను చేయగా, సీనియర్ విద్యార్థులు సూర్య నమ స్కా రాలు,పద్మాసనం,వృక్షాసనం వంటి క్లిష్ట మైన ఆసనాలను అలవోకగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. వారి క్రమశిక్షణ, ఏకాగ్రత అం దరిప్రశంసలుఅందుకున్నాయి. ఈ కార్యక్రమం కేవలం ఆసనాల ప్రదర్శన మాత్రమే కాదు, యోగా ద్వారా మానసిక ప్రశాంతతను, ఒత్తిడి లేని జీవితాన్ని పొందవచ్చనే సందేశాన్ని కూడా అందించింది. విద్యార్థులు తమ ఉపాధ్యా యుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ యోగా దినోత్సవం చెర్రీస్ అకాడమీ విద్యార్థులకు ఒక స్ఫూర్తిదాయకమైన అనుభవాన్ని అందించింది, యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిం చు కోవచ్చుననే సందేశాన్ని అందరికీ చేరవేసింది.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,పెద్దతిప్పసముద్రం మండలం,బూచిపల్లిలో వైదేహి హాస్పిటల్ సహకారంతో యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీరాములు రెడ్డి,ఏ.ఎన్.ఎం రెడ్డెమ్మ,ఆశాలు శంకరమ్మ,జె.రాధమ్మ,ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్, జాయింట్ సెక్రటరీ లక్ష్మణ్,రెడ్డిబాషా, పాల్గొన్నారు.భోజనవసతి సర్పంచ్ శ్రీరాములు రెడ్డి,మైక్ సెట్ ఏఎన్ఎం రెడ్డెమ్మ ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరానికి దాదాపుగా 200 మంది రోగులు హాజరు కాగా 40 మంది వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న వారికి ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామని వైదేహి సిబ్బంది డాక్టర్ లోకేష్ భరణి తెలిపారు.అనంతరం యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజశేఖర్ మాట్లాడుతూ వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి,తమ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు ఉచితంగా మందులు,శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరుగుతోందన్నారు.అదేవిధంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నా మన్నారు. మున్ముందు మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించడమే తమ లక్ష్యమన్నారు.

## కళ్యాణ మహోత్సవానికి హాజరైన ముక్క రూపానంద రెడ్డి



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూర రోడ్డులోని రాజ్ కన్వెన్షన్ హాల్ నందు ఆహ్వానం మేరకు కామిశెట్టి బద్రీనాథ్ గుప్త మరియు ధర్మపత్ని శ్రీమతి ధనలక్ష్మీ భీమరథ శాంతి కళ్యాణ మహోత్సవం నిర్వ హిం చ బడింది.ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా ప్రముఖ నాయకుడు రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి టిడిపి యువ నాయకుడు తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి హాజరై, దం పతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమినేతలు స్నేహి తులు బంధువులు మొదలగు వరు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ప్లాస్టిక్ బ్యాగ్ వద్దు పేపర్ బ్యాక్ ముద్దు

**రాజంపేట, మేజర్ న్యూస్:** ప్లాస్టిక్ ఫ్రీ రాజంపేటలో భాగంగా హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ టి సుబ్బారావు తో కలిసి రాజంపేట పాత బస్టాండు , ఆర్ఎస్ రోడ్డు, గాంధీ వీధి మొదలగు ప్రాంతాల్లో తిరిగి ప్లాస్టిక్ వాడకం వలన భూమికి, పర్యా వరణమునకు, ప్రాణులన్నింటికి జరిగే నష్టాలను తెలియ చేస్తూ వారికి అవగాహన కల్పిస్తూ పండ్ల అంగళ్ళు వద్ద, పూల అంగళ్ళు వద్ద ప్లాస్టిక్ సం చుల బదులు పాత న్యూస్ పేపర్లు,గుడ్డతో చేసిన సంచులు వాడ వలసినది గా వారిని కోరుతూ అవగాహన కొరకు చిరు వ్యాపారులకు పేపర్లు, దారపు వుండలు అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు పీ వెంకట రమణ , ఎన్ శివరాజు, జి. బాషా, పాల్గొన్నారు.



# సంస్కృతి,సాంప్రదాయాలు,యోగాకు పుట్టినిల్లు భారతదేశం

– బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి స్పష్టం – విజయభారతి హైస్కూల్‌లో ఇంటర్నేషనల్ యోగ డే



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** యోగ విశిష్టతను ప్రపంచానికి చాటిన విశ్వగు రువు భారతదేశమని బిజెపి సీనియర్ నాయకులుచల్లపల్లె నరసింహారెడ్డి పేర్కొన్నారు. 11వ అంత ర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు శనివారం సొసైటీ కాలనీలోని విజయభారతి పాఠశాల నందు కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డితో పాటు డీఎస్పీ మహేంద్ర,టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,జనసేన పార్టీ రాయలసీమ కో–కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి,చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్,బిజెపి యువ నాయకులు బండి ఆనంద్,జనసేన నాయకులు జంగాల శివరాం రాయల్ తదితరులు హాజర య్యారు. ఇందులో భాగంగా మీరందరూ విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలతోపాటు యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత భారతదశానిదేన న్నారు.ప్రస్తుత యాంత్రిక జీవన విధానంలో ప్రతి ఒక్కరూ యోగని దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. అనంతరం విజయభారతి కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంతత, ఏకాగ్రత,శారీరక దృఢత్వం పొంద వచ్చున న్నారు .విద్యార్థులు విద్యతోపాటు యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలను అలవర్చు కోవాల న్నారు. సంస్కృతి, సాంప్రదాయాలు, యోగాకు పుట్టినిల్లు భారతదేశ మన్నారు.అటు వంటి దేశంలో మనం జీవిస్తూ ఉండడం గర్వకారణ మన్నారు.యోగాకార్యక్రమానికివిచ్చేసి జయప్రదం చేసిన అతిధులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామన్నారు.ఈకార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి యోగా మరింత ఉపశమనం

నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం నిర్వహించిన సామూహిక యోగ కార్యక్రమంలో అధికారులు, విద్యార్థులు స్థానిక ప్రజలతో కలిసి నియో జకవర్గ టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి, యోగ స్పెషల్ ఆఫీసర్ సుభాషిని, తాసిల్దార్ ప్రదీప్, ఎంపీడీవో హరినారాయణ, ఎంఈఓ వెంకట రమణ, ప్రధానోపాధ్యాయులు పి కృష్ణారెడ్డి అధికారులు, నాయ కులు, ప్రజలు, విద్యార్థులతో కలిసి యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల శ్రేయస్సు కోరుకునే వ్యక్తులు కాబట్టి భారతదేశమంతటా ఈ యోగాంధ్ర కార్యక్రమాన్ని తీసుకొచ్చి దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ రోజులో ఒక గంట యోగా చేసే విధంగా అందరికి అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారనితెలిపారు.ప్రతి రోజు మనం ఎన్నో పనుల్లో ఒత్తిడికి గురవుతుంటాం. ప్రతి ఒక్కరు రోజులో ఒక గంట సేపు యోగా తప్పనిసరిగా యోగా చేయా లని,మనరాష్ట్రముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడుకు స్ఫూర్తిగా తీసు కొని... ప్రతి రోజు యోగా చేయాలని కోరారు.యోగా చేయడం వలన మనం ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, ఏదైనా చిన్న చిన్న శ్వాస సమస్యలున్నా కూడాఅవితగ్గేదానికిఆస్కారంఉంటుందన్నారు.యోగా కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ కూడా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి తెలియజేసి, వాళ్ళని కూడా ప్రతి రోజు యోగా చేసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈకార్యక్రమంలోమండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏకాగ్రత పెంచడానికి,ఒత్తిడి తగ్గించడానికి యోగ మంచి సాధనం

– కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి వెల్లడి





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఏకాగ్రత పెంచడానికి,ఒత్తిడి తగ్గిం చడానికి యోగ మంచి సాధనమని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పేర్కొన్నారు.శనివారం 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా నాయకులు హాజరై యోగాసనాలు వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ మానసిక ప్రశాంతత,ఒత్తిడిని అధిగమించడానికి ప్రతి ఒక్కరూ యోగ,ధ్యానం అలవాటు చేసుకోవాలన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంతర్జాతీయ యోగా డేని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించా యన్నారు. ప్రపంచ దేశాలకు యోగ ప్రాముఖ్యతను తెలియజేసిన ఘనత భారతీయుల దేనన్నారు.యోగ ఆవశ్యకతను గుర్తించి ఐక్యరాజ్యసమితి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించిందని,ఇది భారతీయులందరికీ గర్వకారణమన్నారు.యోగా చేయడం వల్ల కలిగే ప్రయో జనాలను పంచాయతీ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా పర్యావరణాన్ని పెంపొందించడానికి మొక్కలను నాటి వాటికి నీరు పోశారు.ఈ కార్యక్రమంలో కురబ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లె రెడ్డి ప్రసాద్,పసుపులేటి వినోద్ కుమార్,పంచాయతీ కార్యదర్శి షబానా,సచివాలయ సిబ్బంది,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం పొందాలంటే యోగా చేయాలి : స్పెషల్‌ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయ మైదానంలో శనివారం యోగాంధ్ర కార్యక్రమం అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు యోగా కార్యక్రమం నిర్వహించారు.ప్రతి మనిషికి ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి మనిషి యోగ తో సంపూర్ణ ఆరోగ్యం పొందడానికి యోగ దినచర్యలో భాగంగా చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి సూచించారు. మండలంలో అంచనాలకు మించి అధికా రులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు యోగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో యోగ ముగింపు కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో యోగా కార్యక్రమం విజయవంతనికి సహకరించిన అధికారులు, సచివాలయు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాలు, ఉపాధి హామీ సిబ్బంది, అన్ని శాఖల అధికా రులను అభినందించారు. భవిష్యత్తులో సైతం ఈ యోగా కార్యక్రమాన్ని మారుమూల గ్రామాలలో సైతం ప్రతి ఒక్కరూ యోగ నిర్వహించి ఆరోగ్యవంతంగా జీవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి,ఎంపీడీవోఉపేందర్‌రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసులు, డాక్టర్ ముని కుమార్, ఎంఈఓలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, ఏఈలు సురేంద్ర, వినోద్ కుమార్, హరినాథ్, సుజాత, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, కార్యదర్శులు, వీఆర్వోలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# యనమల భాస్కర్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలోని ఎన్ ఆర్ పురంలో జనసేన పార్టీ నాయకులు యనమల భాస్కర్ ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు అంతేకాకుండాఈ కార్యక్రమంలో కస్తూరి విశ్వనాథ నాయుడు తో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు , బిజెపి నాయకులు సాయి లోకేష్ , నాగోతు రమేష్ నాయుడు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అదేవిధంగా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు, ఆత్మీయులు శ్రేయోభిలాషులు పాల్గొనడం జరిగినది.



# విద్యార్థులు చిన్నతనం నుండే యోగను అలవాటు చేసుకోవాలి

– చైతన్య స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ ఆధ్వర్యంలో ఘనంగా 11వ అంతర్జాతీయ వేడుకలలో ముత్తు ఆంగ్ల మాధ్యమ చిన్నారులు మరియు ఉపాధ్యాయుల బృందం యోగ ఆసనాలు మరియు యోగపై అవగాహన కలిగించు నృత్య ప్రదర్శనలు చేశారు.వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ ప్రస్తుత దయనందిన జీవితంలో యోగ అనేది మానవాళికి ప్రకృతి ప్రసాదించిన ఒక వరమని,ప్రతిరోజు దీనిని ఆచరణలో పెడితే అనారోగ్య సమస్యల నుంచి విముక్తి పొందడంతోపాటు పిల్లలకు ఏకాగ్రత క్రమశిక్షణ అన్నది అలవాటవుతుందన్నారు.చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో ప్రతి ఆదివారం యోగా కార్యక్రమం జరుగుతుందని దానితోపాటు వేసవి సెలవులు మొదలుకొని జూన్ 21 వరకు ప్రతిరోజు యోగా కార్యక్రమాలు నిర్వహించి పిల్లలలో యోగా పట్ల అవగాహన మరియు ఏకాగ్రత క్రమశిక్షణ పట్ల అవగాహన కలిగిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి,ప్రధానోపాధ్యాయురాలు పట్నం గిరిజమ్మాల్ మరియు ఉపాధ్యాయుల బృందం ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు.


## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664

# యోగాలో ప్రపంచదేశాలకు విశ్వగురువు భారత్

– బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి అధ్యక్షతన ఘనంగా జరుపుకున్నారు.యోగ దినోత్సవానికి యోగ గురువు తాళంబేడు సాయిశంకర్ రెడ్డి హాజరై విద్యార్థులకు మరియు కళాశాల సిబ్బందికి యోగ,ధ్యానం యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. అంతే కాకుండా యోగాలో ఉన్నటువంటి వివిధ ఆసనాలు,సూర్య నమస్కారం గురించి వాటి ప్రాధాన్యత గురించి క్లుప్తంగా వివరించాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి సమాజంలో యువతకు యోగా యొక్క ప్రాధాన్యత గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రెడ్డెప్ప రెడ్డి మాట్లాడుతూ భారతదేశం వేదభూమి,కర్మభూమి,పుణ్యభూమి మరియు నేడు యోగభూమిగా ప్రపంచం ముందు నిలిచిందని ప్రపంచ పౌరులకు యోగ ప్రాధాన్యత మనదేశం తెలియజేసిందన్నారు. అలాంటి యోగా దినోత్సవాన్ని నేడు ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్యసమితి జరుపుకుంటున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలియ జేశాడు. కళాశాలఅధ్యాపకులుశివపార్వతిదేవి,సతీష్ రెడ్డి, మురళీధర్ రెడ్డి,రమణ,శ్రీను,శ్రీదేవి,మాలతి అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# పెనగలూరు మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో సమావేశం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలోని పెనగలూరు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశమై అదేవిధంగా వివిధ రకాల సమస్యలతో తరలివచ్చిన కార్యకర్తలతో అడిగి తెలుసుకుని వెనువెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వివిధ రకాల సమస్యలను పరిష్కరించిన తెలు గుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాధ నాయుడు. ఈ కార్యక్రమంలో పెనగలూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజలు పాల్గొనడం జరిగినది.

# యువత పోరును విజయవంతం చేయండి

జిల్లా యువజన విభాగం అధ్యక్షులు,యలగ చర్ల శివప్రసాద్ రెడ్డి




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధర్యంలో యువత పోరును కార్యక్రమాన్ని చేయాలనివిజయవంతంచేయాలని వైఎస్ ఆర్సిపి యువజన జిల్లా విభాగం అధ్యక్షుడు యలగ చర్ల శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు పక్షాన నిలబడి చంద్రబాబు సర్కారుపై నిరసన గళం తెలియజేసేందుకు యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యలగ చర్ల శివప్రసాద్ రెడ్డి అన్నారు. ముఖ్యంగాఈప్రభుత్వం పూర్తిస్థాయిలో నిరుద్యోగులకు గండి కొట్టిందని దీనిపై నిరసన తెలియజేసేందుకు ఈనెల 23న యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిరలగచర్లశివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోపార్టీకి సంబంధించిన క్రియాశీలక సభ్యులు పాల్గొన్నారు.